


ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
బుధవారం 10 సెప్టెంబర్ 2025
పేజీలు : 10


# గిరిజనులకు సాధికారత కల్పించడమే ఆది కర్మయోగి అభియాన్ మిషన్



ఆది కర్మయోగి అభియాన్ మిషన్ ను గ్రామస్థాయిలో మూవ్ మెంట్ లాగా అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకు సాధికారత కల్పించడం, ప్రతిస్పందనాత్మక పాలనను బలోపేతం చేయడం, స్థానిక నాయకత్వ అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ ఆది కర్మ యోగి అభియాన్ ను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు.

# నానో యూరియా ద్వారా అధిక దిగుబడి



సేంద్రియ ఎరువులకు సమానమైన ప్రభావం

రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహనా కల్పించాలి

జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

# నత్త నడకన.. కల్వర్టు పనులు



ఉప్పునుంతల రోడ్డు వైపు వెళ్లాలంటే జంకుతున్న వాహనదారులు

65 లక్షలకు టెండర్లు దక్కించుకొని.. తూతూ మంత్రంగా పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ బాలరాజు

పట్టించుకోని ఆర్ అండ్ బి శాఖ

# ప్రభుత్వ దవాఖానాలో రోగులకు త్రాగునీటి ఎద్దడి

-అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదంటున్న స్థానికులు



నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం కారణంగా రోగుల అవసరాల నిమిత్తం దాతలు కట్టించినటువంటి వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా మారింది. ప్రభుత్వ ఆసుపత్రిలో తాగునీరు లేకపోవడంతో రోగులు తమ బంధువుల ఇళ్లకు లేదా హొటల్ కు తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆస్పత్రిలో నిర్లక్ష్యం రాజ్యమేలుతుండడంతో తాగునీటితోపాటు పేషంట్లకు టాయిలెట్స్, మరుగుదొడ్లు సరైనవి లేకపోవడంతో ఆస్పత్రికి వచ్చిన రోగులు వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో శానిటైజింగ్ లేకపోవడం వల్ల దుర్వాసన వస్తుందని రోజుల క్రితం ఇన్స్పెక్షన్కు వచ్చిన జిల్లా అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి విన్నవించగా వాటర్ ట్యాంక్ ను శుభ్రం చేయించి త్రాగు నీటిని అందుబాటులో ఉండేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది కానీ అది ఏమాత్రం జరగలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# నత్త నడకన.. కల్వర్టు పనులు





- ఉప్పునుంతల రోడ్డు వైపు వెళ్లాలంటే జంకుతున్న వాహనదారులు
- 65 లక్షలకు టెండర్లు దక్కించుకొని.. తూతూ మంత్రంగా పనులు నిర్వహించిన కాంట్రాక్టర్ బాలరాజు
- పట్టించుకోని ఆర్ అండ్ బి శాఖ

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ఉప్పునుంతల వెళ్లే రహదారి లో నూతనంగా నిర్మిస్తున్న... కల్వర్టు పనులను బిల్లులు రాక అసంపూర్తిగా వదిలేసిన కారణంగా గత మూడు మాసాల నుంచి ప్రజలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.. ఇదిలా ఉండగా ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన ఏ ఈ కానీ జే ఈ లు కానీ పాలకులు పట్టించుకున్న పాపాన పోలేదని సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. అచ్చంపేట పట్టణంలోని ఉప్పునుంతల రోడ్డు మార్గన్న.. ద్విచక్ర వాహనదారులు పాదచారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నావని తమ మనోవేదనను ఎన్నోమార్లు మొరపెట్టుకున్న... ఎన్నో దినపత్రికల్లో కథనాలు ప్రచురించిన సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహార శైలి ఉండడం గమన్వరం. ప్రమాదకరంగా మారిన గుంతలు కొద్దిపాటి వర్షానికి మట్టి వేయకపోవడంతో గుంతల్లో నీళ్లు నిండిపోవడం ద్వారా గుంతలు కనిపియాక ద్విచక్ర వాహనాలు బోల్తా పడిన ఘటనలు ఎన్నో ఉన్నాయి. దీంతోపాటు అసంపూర్తిగా ఉన్న కల్వర్టుపై.. బాధ్యత రహితం లేకుండా.. గుత్తేదారుడు బాలరాజు.. వంతెన పైనే కంకర్ వదిలి వేయడం ద్వారా రాకపోకలు అసౌకర్యంగా మారాయి.. ఆర్ అండ్ బి శాఖ ద్వారా 65 లక్షల రూపాయలు కాంట్రాక్టు దక్కించుకొని.. నాసిరకం పనులు చేయడంలో మతలబు ఏమిటని..? పలు అనుమానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి.. కాంట్రాక్టర్ ఆర్ అండ్ బి అధికారుల కుమ్మక్కు అయ్యారని ప్రజల నుంచి సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. బిల్లులు రాక అసంపూర్తిగా పనులు నిలిచిపోయాయి అచ్చంపేట పట్టణ కేంద్రంలోని ఉప్పునుంతలకు వెళ్లే రహదారిపై ఆర్ అండ్ బి శాఖ ద్వారా నిమిత్తం 65 లక్షల రూపాయలకు బాలరాజు గుత్తేదారు దక్కించుకోవడం జరిగిందని. వర్షాకాలం బిల్లులు రాక పనులు ఆపేసినట్టు ఆర్ఎంబి శాఖ జేఈ సోహెల్ వివరణలో పేర్కొన్నారు. కాగా ఎమ్మెల్యే సార్ దృష్టికి తీసుకెళ్లి పనులు పూర్తి అయ్యేవిధంగా చర్యలు చేపడతామని ఆయన వివరించారు

# నానో యూరియా ద్వారా అధిక దిగుబడి





-సేంద్రియ ఎరువులకు సమానమైన ప్రభావం
-రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహనా కల్పించాలి
-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్: సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి** నానో యూరియావాడకంతో అనేక ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం కొత్తపేటగ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీనిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నానోయూరియా వాడకంతో పంటల దిగుబడిలో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయన్నారు. నానో టెక్నాలజీ సహాయంతో తయారైన ద్రవరూపంలోని ఈ ఎరువు పంటలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుందని, పంటల ఆరోగ్యం, ఉత్పత్తి నాణ్యతను పెంచడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. సాంప్రదాయ యూరియా వాడకతో పర్యావరణం, భూగర్భ జల వనరులు మరియు నేలకు నష్టం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. తక్కువ మొత్తంలో వాడే నానో యూరియా మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని, పంటలకు అధిక దిగుబడి మాత్రమే కాకుండా మెరుగైన పోషక విలువలను అందించడంలోను ఈ నానో యూరియా ఎంతో ఉపయోగకరమని అన్నారు. నానో యూరియా ద్రవ రూపంలో ఉండటంతో రవాణా చేయడం, నిల్వచేయడం సులభమని, రైతులకు క్షేత్ర స్థాయి లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నానో యూరియా వాడకాన్ని ప్రోత్సహించాలన్నారు. రైతులు పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయని భావిస్తున్నారని, నానో యూరియా కూడా పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువుల మాదిరిగా పంటల పోషక విలువలను పెంచడం,నేల సారాన్ని కాపాడడంలో ఎంతో సహాయపడుతుందని, సంప్రదాయ యూరియా వాడకంతో నల్ల నత్రజని వాయువుగా మారి వాతావరణంలోకి వెళ్లడం, పొటాష్, ఫాస్పరస్ లభ్యత తగ్గుతుందని, నానో యూరియా ఈ సమస్యలకు పరిష్కారం చూపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, మండల అధికారులు, రైతులు, పాల్గొన్నారు.

## మార్వాడిలు మాల్స్ మాకోద్దు.. మా ఊరు షాపులే మాకు ముద్దు...!

- మార్వాడిలు మాల్స్ గో బ్యాక్ అంటూ ఉద్యమానికి పిలుపునిచ్చిన అఖిలపక్ష ఐక్యవేదిక



**వనపర్తి టౌన్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** భారతదేశంలో స్వదేశీ వస్తువులు కొనాలని పిలుపునిచ్చిన కొన్ని సంస్థలను అనుసరించి, మార్వాడిలు మాల్స్ లో ఏ వస్తువు కొనకుండా, సొంత ఊరి షాపులని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో చిరు వ్యాపారులను రక్షించాలని అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్ పిలుపునిచ్చారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ తన స్వగృహంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈనెల 14న ఆదివారం ధర్మ సమాజ్ పార్టీ అధినేత విషాదరన్ మహారాజ్ వనపర్తి వస్తున్నందున ఆయనకు ఆహ్వానం పలుకుతూ దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో జరిగే సమావేశంలో ఆయన సమక్షంలో మార్వాడిలు మాల్స్ మాకోద్దు అనే ఉద్యమం ప్రకటిస్తామని తెలిపారు. ప్రజా ఉద్యమకారులు పృథ్విరాజ్ యాదవ్, విఠల్ ను పట్టణానికి ఆహ్వానించి రాష్ట్రంలో అతి చిన్న జిల్లా అయిన వనపర్తి లో పెద్ద పెద్ద మాల్ లు ఎలా పర్మిషన్ ఇస్తున్నారని అవి ఉండకూడదని అలాగే మార్వాడి షాపులలో నాసిరకమైన వస్తువుల అమ్మకాన్ని నిరసిస్తూ ప్రజా ఉద్యమాన్ని చేపడతామని తెలిపారు. వనపర్తి జిల్లాలో చిరు వ్యాపారులను రక్షించాలని వారికోసం ప్రజా ఉద్యమాన్ని చేపట్టాలని నిర్ణయించామని వనపర్తి ప్రజలు అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు, ఉద్యోగ సంఘాలు, ట్రేడ్ యూనియన్లు, కార్మికులతో సమావేశమై నిర్ణయాలు తీసుకుంటామని అందుకు అందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు డా సతీష్ యాదవ్ తో పాటు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు కొత్తగొల్ల శంకర్, సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య, బిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, ఐక్యవేదిక పట్టణ అధ్యక్షుడు రామస్వామి, నాగరాజు, రమేష్, జింగిడిపురం రవి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ వారియర్స్ కు టీ షర్టులను అందజేసిన జిల్లా ఎస్పీ



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లాలోని 22 పోలీస్ స్టేషన్లో ఉన్న సైబర్ వారియర్స్ కానిస్టేబుల్స్ కి రాష్ట్ర డి.జి.పి కార్యాలయం నుండి వచ్చిన సైబర్ వారియర్స్ టీ షషర్ట్ లను జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ రోజు నుండి సైబర్ వారియర్స్ అవగాహన కార్యక్రమాలలో పాల్గొన్నప్పుడు సైబర్ వారియర్స్ టీ షర్టులను తప్పనిసరిగా వేసుకొని అవగాహన కార్యక్రమాలు చేయాలని,కాలానుగుణంగా సైబర్ కేసులు పెరిగి పోతున్నందున వాటిపై అవగాహన దిశా నిర్దేశం చేసారు.కార్యక్రమంలో డి.సి.ఆర్బి సీఐ ఉపేందర్ రావు, సిఐ కనకయ్య కనకయ్య, ఎస్సై ఉమాదేవి,తో పాటు జిల్లా సైబర్ వారియర్ రవి, ఐటీ కోర్ సిబ్బంది ఉన్నారు.

# పెదిరిపాడు గ్రామంలో ఆరోగ్య వాహిని మొబైల్ క్లినిక్ ప్రారంభం

**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి సెప్టెంబర్09** :మద్దూరు మండలం పెదిరిపాడు గ్రామం లో ఎపిక్స్ ట్రస్ట్ అధ్వర్యంలో నడుస్తున్న ఆరోగ్యా వాహినీ మొబైల్ క్లినిక్ ప్రారంభించుకోవడం జరగింది. ఈ సంధర్భంగా ఆరోగ్య వాహిని జిల్లా జనరల్ మేనేజర్ నర్సిములు మాట్లాడుతూ చల్లా సురేష్ ,సాయి ప్రతాప్ అని ఇద్దరు మిత్రులు ఆలోచనల తో రూపొందిన ఈ మొబైల్ క్లినిక్ నారాయణ పేట జిల్లా లో జిల్లా కలెక్టర్ సహకారంతో వారి అధ్వర్యంలో ప్రారంభించుకోవడం జర్గిందని అన్నారు. మద్దూరు మండలం లో గత 2 సంవత్సరాల క్రితం ప్రారంభించుకోవడం జర్గిందని ఈ మొబైల్ క్లినిక్ ప్రధాన ఉద్దేశం గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రజల వద్దకే హాస్పిటల్ అనే ఉద్దేశ్యంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ మొబైల్ క్లినిక్ రోజు కు రెండు గ్రామాలు తిరుగుతూ వారానికి ఒకసారి గ్రామానికి వచ్చి వైద్య సేవలు అందిస్తామని అన్నారు ఈ మొబైల్ క్లినిక్ లో ఒక డాక్టర్,ఒక జి ఏం యం మేనేజర్ ,వుంటారని రోగికి అవసరమైన చికిత్స చేసి తగినమందులు ఇస్తారని అన్నారు. వైద్యం అవసరమైన వారు ఈ మొబైల్ క్లినిక్ లో ఒక సారి 50 రూపాయలు ఇచ్చి రిజిస్టర్ చేసుకుంటే ఎప్పటికీ డాక్టరు కన్సల్టేషన్ మందులు ఇవ్వబడునని అదేవిధంగా అవసరమైన వారికి అతి తక్కువ ధరలకే రక్త పరీక్షలు చేయబడునని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ ఈ



మొబైల్ క్లినిక్ ను గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని అన్నారు. ప్రాథమిక వైద్య సహాయం అవసరం వున్నవారు దూరప్రాంతాలకు వెళ్లకుండా వారని ఒకసారి మన గ్రామానికే వచ్చి వైద్య సేవలు అందించడం చాలా సంతోషంగా వుందని దీనిని గ్రామ ప్రజలందరూ సద్వినియోగించుకోవలని అన్నారు ఈ కార్యక్రమం లో గ్రామస్తులు వెంకట్రాములు, మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక దశలో ఉన్న రోగాలకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి మెరుగైన సేవలు అందిస్తారాని అన్నారు. అదేవిధంగా అవసరమైన వారికి అతి తక్కువ ధరలకే మెరుగైన వైద్య సేవలు చేసే విధంగా కృషి చేస్తారని అన్నారు. ఆరోగ్య వాహిని ఆధ్వర్యంలో కంటికి సంబంధించిన చస్త్రసికిత్సలను కూడా చేయిస్తామని అన్నారు. గ్రామంలో అందరు సహకరించి ఇంకా మెరుగైన వైద్యం పొందేటందుకోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చేయలేనిది, 20 నెలల కాంగ్రెస్ పాలనలో చేసి చూపించాం..

ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి


**దేవరకద్ర సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** పదేళ్ల అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పాలనలో చేయలేనిది 20 నెలల కాంగ్రెస్ ప్రజా పాలనలో అభివృద్ధి చేసి చూపించామని స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలో భూత్పూర్ మండలం 1కోటి 5 లక్షల రూపాయల నిధులతో పెద్ద తాండ నుండి లోకృతాండ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చిన ఎమ్మెల్యే కు ఘనంగా సాంప్రదాయ నృత్యాలతో స్వాగతం పలికి, ధన్యవాదాలు తెలిపారు. అనంతరం తండా లో విజయలక్ష్మి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి, తండా లో పాఠశాల భవనాన్ని ఆయన పరిశీలించారు. తదుపరి ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో భూత్పూర్ మండలంలో అభివృద్ధి పడకేసిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తాటికొండ గ్రామానికి, పోతులమడుగు గ్రామానికి, హస్నాపూర్ గ్రామానికి, మదిగట్ల గ్రామానికి, నాగర్ కర్నూల్ మెయిన్ రోడ్డు నుండి నుండి కరివేన వరకు, మెయిన్ రోడ్ లంబడి



కుంట తండా నుండి వయా చౌల తండా, కరివేన రోడ్ వరకు, పెద్ద తాండ నుండి లోకృతాండ వరకు బీటీ రోడ్లకు శంకుస్థాపన చేసుకున్నామని, అందులో కొన్ని రోడ్లు పూర్తయ్యాయని, కొన్ని రోడ్ల పనులు జరుగుతున్నాయని అన్నారు, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చేయలేనిది 20 నెలల కాంగ్రెస్ పాలనలో చేసి చూపించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సింగల్ విండో అధ్యక్షులు అధికారులు పార్టీ కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు..

**దేవరకద్ర సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారము తెలంగాణ ప్రజాకవి పద్మ విభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి స్థానిక తహసిల్దార్ దీపిక పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రతి ఒక్కరు కూడా కాళోజి నారాయణరావును ఆదర్శంగా తీసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ శరత్ నాయక్, రామకృష్ణ నరేష్ నరసింహులు రమేష్ మైబు సత్యం శీను వీఆర్ఏలు పాల్గొన్నారు.



## ఘనంగా కాళోజి నారాయణరావు 111వ జయంతి వేడుకలు

-కాళోజి మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలి :మంత్రి వాకిటి శ్రీహరి



**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):** కాలాన్ని ఆయుధంగా మార్చుకొని,తన కవిత్వం రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజాకవి కాళోజీ నారాయణరావు కాలాన్ని ఆయుధంగా మార్చుకుని తన కవిత్వం, రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజా కవి కాళోజీ నారాయణ రావు అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. కాళోజి నారాయణరావు 111వ జయంతి సందర్భంగా మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా కవి,పద్మ విభూషణ్ స్వర్గీయ కాళోజీ నారాయణ రావు చిత్రపటానికి రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య పాడి పరిశ్రమ అభివృద్ధి క్రీడలు యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణానికి కాళోజీ బాటలు వేసారని,ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకార్ణమని అన్నారు. తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజా కవి, తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని మంత్రి గుర్తుచేశారు. పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది” అని నినదించిన కాళోజీ జీవితం మొత్తం తెలంగాణ భాషా, సాహిత్య సేవకు అంకితం చేయడ మే కాకుండా, విపక్ష ఎక్కడ ఉన్నా వ్యతిరేకరించి, అణచివేత అన్యాయాలపై ధిక్కారస్వరం వినిపించారని తెలిపారు. ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని ప్రజలకు సేవ చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫిల్టర్ ఇసుకతో కోర్టు భవనానికి మరమ్మతులు..

**దేవరకద్ర సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో కోర్టు భవన నిర్మాణం కోసం ఫిల్టర్ ఇసుకతో మరమ్మతులు చేస్తున్నారు. పాత



ఎంపీడీవో కార్యాలయాన్ని నూతనంగా మున్సిపాలిటీ కేంద్రానికి మంజూరైన కోర్టు భవనం కోసం ఇక్కడున్న అధికారులు మరమ్మతులు చేయి స్తున్నారు. మరమ్మతుల కోసము మంచి ఇసుకను వాడుకోకుండా కేవలం ఫిల్టర్ తో తయారు చేసిన ఇసుకను మరమ్మతుల కోసం వాడుకుంటున్నారు. అధికారులు కానీ కాంట్రాక్టర్ కానీ ఎందుకు అలా చేస్తున్నారో ఎవరికీ అర్థం కావడం లేదు. ఒక ప్రభుత్వ భవనం నిర్మాణం కోసము ఫిల్టర్ తో తయారు చేసిన ఇసుకను ఎక్కడ కూడా వాడిన దాఖలు లేవు. కోర్టు భవనము మంచిగా ఉండాలంటే మంచిగా ఉన్న ఇసుకతోమరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

# బీటీ రోడ్డు మంజూరు చేయాలని దాసర్ దొడ్డి గ్రామ ప్రజలు పాదయాత్ర

**తాసిల్దార్ సతీష్ కుమార్ కు వినతి పత్రం**

**పత్రం అందజేసిన దాసర్ దొడ్డి గ్రామస్తులు**




**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలంలోని దాసర్ దొడ్డి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని గ్రామ ప్రజలు,యువత ఆధ్వర్యంలో దాసర్ దొడ్డి నుండి మఖ్తల్ తాసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు సి ఆర్ గోవింద్ రాజ్,భగవంతు,కొల్లూరు లక్ష్మణ్ పాదయాత్ర ను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల అవుతున్న నేటికీ పాలకుల అధికారుల నిర్లక్ష్యం వల్ల బీటీ రోడ్డు ఇప్పటిదాకా మంజూరు కాలేదంటే ఎంత దౌర్భాగ్యస్థితితో ఈ గ్రామ రోడ్డు ఉందనేది తెలుస్తుంది. వర్షం కురిస్తే చాలు రహదారి కాస్త గుంతలుగా మారి ఏర్పడిన బురదలో వాహనదారులు ప్రజలు ప్రయాణం చేసేందుకు ఇబ్బందులు గురవుతున్నారు. ఇతర గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణం చేసినట్టు ఉంటుందని, మరి ముఖ్యంగా చెప్పాలంటే గర్భిణీ స్త్రీని డెలివరీ కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లాలంటేనే భయం వేసే విధంగా రోడ్డు మారుతుందని గర్భిణీ స్త్రీ అంబులెన్స్ లో ఆసుపత్రికి తీసుకుపోయేలోపే డెలివరీ అయ్యే పరిస్థితి దాపరిచిందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా దాసరి దొడ్డి గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి అధికారులు ప్రజాప్రతినిధులు బీటీ రోడ్డు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ అజయ్,హృదయ్,కే.గోపి,ఏ.లక్ష్మణ్, ఏ.నవీన్, అరుణ్, ఉదయ్, రమేష్, ఆదిమూర్తి, జి పవన్, పి లక్ష్మణ్, ఏం లోకేష్, కంకిరి నాగమ్మ, వెంకటమ్మ, ఆశప్ప, మాజీ సర్పంచ్ వెంకటప్ప, గౌరప్ప తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**బాలానగర్ మండలం ఉడిత్యాల జడ్.పి.ఉన్నత పాఠశాల, పల్లె దవాఖాన ను తనిఖీ చేసిన కలెక్టర్**



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించి పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మంగళవారం బాలానగర్ మండలంలో ఉడిత్యాల గ్రామం లో ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను,గుండెడ్ గ్రామంలో పల్లె దవాఖానా ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత జడ్.పి.ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాల ప్రాంగణమంతా తిరిగి పరిసరాలను పరిశీలించారు. పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం తరగతి గది కి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. తరగతి గదిలో విద్యార్థుల సంఖ్య పై ఆరా తీశారు. విద్యార్థుల సంఖ్య లో కొంత మంది విద్యార్థులు తరగతులకు హాజరు కాకపోవడం గమనించి విద్యార్థులు పాఠశాలకు హాజరు కాకుంటే స్వయంగా ఉపాధ్యాయులు ఫోన్ చేసి తల్లిదండ్రులని అడిగి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. అక్షయపాత్ర భోజనం రుచిగా మెనూ ప్రకారం ఉందా? అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు రాని విద్యార్థులకు తోటి విద్యార్థులు మీరు చెప్పాలి అని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు బాగా చదువుకోవాలని, ఎటువంటి సందేహాలు ఉన్నా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. అనంతరం పాఠశాల సిబ్బందితో ప్రత్యేకంగా పాఠశాలలో ఎమైనా సమస్యలు ఉన్నాయా అడిగి తెలుసుకున్నారు పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు టాయిలెట్స్ లేవని, మిషన్ భగీరథ త్రాగు నీటి పైపు లైన్ ద్వారా త్రాగు నీరు రావటం లేదని, పాఠశాల కు పాక్షికంగా ఉన్న కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తి చేయాలని, పాఠశాల బయట రోడ్డు పైకి పోకుండా గేట్ కావాలని హెడ్ మాస్టర్ పి.సురేష్ కుమార్, కలెక్టర్ కు వివరించారు. జిల్లా కలెక్టర్ ప్రహరీ పూర్తి, గేట్ మంజూరు చేస్తానని తెలిపారు. మిషన్ భగీరథ పైపు లైన్ ద్వారా త్రాగు నీటి సరఫరా సంబంధిత అధికారులు పరిష్కరిస్తారని తెలిపారు. పాఠశాల ఆవరణలో గ్రౌండ్ లో విద్యుత్ తీగలు కిందికి వేలాడడం గమనించి ఎస్.పి.సి.డి. ఎల్.ఎస్.ఈ కి ఫోన్ చేసి సమస్య ను తెలిపి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం మండలం లో గుండెడ్ గ్రామంలో పల్లె దవాఖానాను కలెక్టర్ తనిఖీ చేశారు. వైద్య చికిత్సకు వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత ఉందా అని వైద్య సిబ్బందిని అడిగారు. సిబ్బంది మందుల కొరత లేదని తెలిపారు. ఆసుపత్రికి ఎక్కువగా ఏ కేసులు వస్తున్నాయి? డెంగ్యూ, చికెన్ గున్యా కేసులు వస్తున్నాయా అని కలెక్టర్ మెడికల్ ఆఫీసర్ ను అడిగారు. డెంగ్యూ కేసులు రాలేదని, ఫీవర్ కేసులు వస్తున్నాయి అని తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చిన రోగి ఒకరు టైఫాయిడ్ ఫీవర్ వచ్చింది. మాది నేర్లపల్లి గ్రామం, మా గ్రామంలో ఫీవర్ సమస్య ఎక్కువగా ఉంది అని తెలిపారు. గ్రామంలో వైద్య సిబ్బంది ప్రజలకు సీజనల్ వ్యాధుల నివారణ పై అవగాహన కలిగించాలని, పంచాయతీ, మిషన్ భగీరథ శాఖల సమన్వయం తో వ్యాధుల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దార్, ఏం.పి.డి.ఓ తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే..



**దేవరకద్ర సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** నియోజకవర్గ పరిధిలో భూత్పూర్ మండల పరిధిలోని మంగళవారం తాటిపర్తి గ్రామంలో అంగన్వాడి స్కూల్ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి, భూమి పూజ చేశారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు నచ్చి తాటిపర్తి గ్రామంలోని బిఆర్ఎస్, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. తదుపరి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించి, మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి, విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో విద్యనందించాలి

**విద్యార్థులకు సృజనాత్మకత, నైతిక విలువలు నేర్పించాలి**

**ఏమైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు బాక్సుల్లో పిర్యాదు చేయాలి**

**విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి):** విద్యార్థుల పట్ల ఆప్యాయత, అనురాగాలతో వ్యవహరించి స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో విద్యనందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం వనపర్తి మండలం చిట్యాల గ్రామ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు విద్యార్థులతో ముచ్చటించారు. చిన్న చిన్న సమస్యలు మాత్రమే ఉన్నాయని వాటిని పరిష్కరించడంతో పాటు విహారయాత్రలకు తీసుకువెళ్ళడం, తరచుగా క్రీడలు ఆడించడం వంటివి చేయాలని విద్యార్థులు కోరారు. స్పందించిన కలెక్టర్ ఉపాధ్యాయులతో మాట్లాడి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని విద్యార్థులకు భరోసా కల్పించారు. పాఠశాలలో విద్యార్థులకు ఏ సమస్య వచ్చిన ఏర్పాటు చేసిన ఫిర్యాదు బాక్సులో వేయాలని సూచించారు. అనంతరం గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. విద్యార్థుల పట్ల నిబద్ధతతో వ్యవహరించాలని, విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు ప్రేమ అభిమానం చూపించాలని ఆదేశించారు. క్రీడల్లో రాణించే విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టిపెట్టి వారిని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రావడానికి సహకరించాలన్నారు. అనంతరం కలెక్టర్ విద్యార్థులతో కలిసి సహపంక్తి మధ్యాహ్న భోజనం చేశారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణయ్య, ఎమ్మార్వో రమేష్ రెడ్డి, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు

# ప్రభుత్వ దవాఖానాలో రోగులకు త్రాగునీటి ఎద్దడి

-అధికారులకు సమాచారం ఇచ్చిన పట్టించుకోవడం లేదంటున్న స్థానికులు

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):** నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం కారణంగా రోగుల అవసరాల నిమిత్తం దాతలు కట్టించినటువంటి వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా మారింది. ప్రభుత్వ ఆసుపత్రిలో తాగునీరు లేకపోవడంతో రోగులు తమ బంధువుల ఇళ్లకు లేదా హోటల్ కు తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆస్పత్రిలో నిర్లక్ష్యం రాజ్యమేలుతుండడంతో తాగునీటితోపాటు పేషంట్లకు టాయిలెట్స్, మరుగుదొడ్లు సరైనవి లేకపోవడంతో ఆస్పత్రికి వచ్చిన రోగులు వారి బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతేకాకుండా ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో శానిటైజింగ్ లేకపోవడం వల్ల దుర్వాసన వస్తుందని రోజుల క్రితం ఇన్స్పెక్షన్కు వచ్చిన జిల్లా అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి విన్నవించగా వాటర్ ట్యాంక్ ను శుభ్రం చేయించి త్రాగు నీటిని అందుబాటులో ఉండేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది కానీ అది ఏమాత్రం జరగలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.



ఆస్పత్రిలో ఉన్న మురుగుదొడ్లు, పైలెట్స్ అంతంత మాత్రం గానే ఉండడంతో ఆసుపత్రి ప్రాంగణం దుర్భరంగా తయారైందని ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్తే నిర్మాణ దశలో ఉన్న నూతన ఆసుపత్రి పేరు చెప్పి సమస్యలను కప్పి పెడుతున్నారని అత్యవసరమైన టాయిలెట్స్ మంచినీరుతో ఆస్పత్రిలో ఉన్న సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. కొత్త ఆసుపత్రి కావడానికి మరో సంవత్సరము పట్టొచ్చు అప్పటిదాకా ఈ సమస్యలు ఇలానే ఉండాల అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సస్పెండ్

**గద్వాల సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి ప్రతినిధి):**పాఠశాల సమయం ముగియకముందే విద్యార్థులను ఇంటికి పంపిన కారణంగా ప్రధానోపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు.మంగళవారం అయిజ కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ (బాలుర పాఠశాల)లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.తనిఖీ సందర్భంగా పాఠశాల సమయములో విద్యార్థులందరూ గైర్హాజరుగా ఉన్నారు.దీనిపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ,"ఇది ప్రభుత్వ సెలవు కాదు.అధికారికంగా కూడా ఎటువంటి సెలవు లేదు.అయితే విద్యార్థులను అనుమతి లేకుండా విద్యార్థులను ఇంటికి ఎందుకు పంపించారు?"అని ఉపాధ్యాయులను ప్రశ్నించారు.దీనికి ఉపాధ్యాయులు,"ఈ రోజు మాల పున్నమి కావడంతో విద్యార్థులు ఇంటికి వెళ్లారు"అని సమాధానం ఇచ్చారు.అయితే దీనిపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేస్తూ,"ప్రభుత్వం ప్రకటించని సెలవును మీరు ఎలా ఇస్తారు?పిల్లలు ప్రతిరోజూ పాఠశాలకు వచ్చి బోధన పొందాలి.మీరు ప్రోత్సహించకపోతే విద్యార్థులు చదువు ఎక్కడ నేర్చుకుంటారు?"అని ప్రశ్నించారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శేషపాణి శర్మను సస్పెండ్ చేయాలని జిల్లా




విద్యాధికారికి కలెక్టర్ ఆదేశించారు. ఉపాధ్యాయుల హాజరు పట్టికను స్వయంగా పరిశీలించారు. ప్రతి రోజు ఉపాధ్యాయులు, విద్యార్థులందరూ 100 శాతం హాజరుగా ఉండాలని స్పష్టం చేశారు. విద్యార్థులకు ఉత్తమ విద్య అందించడం ఉపాధ్యాయుల ప్రధాన బాధ్యత అని,ఆ దిశగా కృషి చేసి వంద శాతం ఫలితాలు సాధించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రాములు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ యాప్ ద్వారా పంటకోత ప్రయోగాలపై శిక్షణ

: ముఖ్య ప్రణాళికాధికారి రవీందర్

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** పంటకోత ప్రయోగాల డిజిటల్ ఆప్ పై శిక్షణా తరగతులను మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్. ఐ.సి సమావేశ మందిరం లో ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీ ఎస్.ఓ, ఏ.ఈ.ఓలు వారికి కేటాయించిన గ్రామాలలో పొరపాటు లేకుండా పంటకోత ప్రయోగాలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సేకరించిన వివరాలను సమయానికి డీజీసీఈఎస్ నిర్వహిస్తున్నప్పుడు ప్రాథమిక కార్యకర్తలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు తెలియజేశారు. సేకరించిన వివరాలను సమయానికి డీజీసీఈఎస్ యాప్లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. పంటకోత ప్రయోగాలు కేవలం ఒక సర్వే కాకుండా, రైతులకు, ప్రభుత్వానికి ఉపయోగకరమైన అంచనాలు వేయడానికి ఉపయోగపడతాయని,



పంటల దిగుబడి అంచనా వేయడానికి, ప్రభుత్వం వ్యవసాయం, పంటలపై తగు విధానపరమైన నిర్ణయాలు తీసుకోవడానికి దోహద పడుతుందన్నారు. మార్కెట్ ధరలు, ఎగుమతులు, దిగుమతులు స్థిరంగా ఉండేలా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ గణాంక అధికారులు నర్సింహులు, రాజేష్, ఎం.పి.ఎస్.ఓ లు, ఏ.ఈ.ఓ.లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాష దినోత్సవం



**మల్దకల్ సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి డివిజన్):**స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు మంగళవారం ప్రజా కవి కాళోజి జయంతి సందర్భంగా తెలంగాణ భాష దినోత్సవం ఘనంగా జరుపుకోవడమైనది.ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు తెలుగు భాషకు సంబంధించిన వివిధ రకాల పద్యాలు,గద్య కవితలు మరియు చాటువులు తదితర అంశాల యందు వారి యొక్క నైపుణ్యాన్ని ప్రదర్శించారు.రెండు నిమిషాల పాటు తెలుగులో అనర్గళంగా మాట్లాడడం మరియు కనీసం 15 పద్యాలు వరుసగా చెప్పడం,పద్య పఠన పోటీలలో పాల్గొని అబ్బురపరిచారు.ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి సురేష్ ప్రజా కవి కాళోజి గారి పటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,తెలుగు భాష అనేది ప్రపంచ భాషలో కెల్లా గొప్పనైనదని ఇటాలియన్ ఆఫ్ ఈస్ట్ గా పేరుగాంచినదని తెలిపారు.ప్రతి విద్యార్థి అమ్మ భాష, కమ్మనైన భాష తెలుగును స్పష్టంగా ఉచ్చరించడానికి,రాయడానికి నేర్చుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు విద్యార్థులకు నగదు ప్రోత్సాహకమును అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మంజుల బాయి, బలరాం, మాధవి లత, రాజేశ్వర్ రెడ్డి, నాగేశ్వరరావు, శుభ, వరలక్ష్మి, రమణమ్మ, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

## పై శాఖపూర్ గ్రామంలో పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు జయంతి

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**పెబ్బేరు సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి ):** పెబ్బేరు మండలం పై శాఖపురం గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్లో మంగళవారం రోజు పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రజా కవి ఉద్యమం నడిపిన ప్రజావాది అయినా కాళోజి ప్రజా హక్కుల కోసం పోరాడారని. తెలంగాణ జీవిత చలనశీల పుట్టుక,చావులు కాకుండా బతుకంతా తెలంగాణకి ఇచ్చిన మహనీయుడు అని స్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో అవార్డులు అందుకున్న స్కూల్ ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్, మ్యాథ్స్ ఉపాధ్యాయులు సురేష్, ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పనిచేస్తున్న ఖయ్యూం మండల స్థాయి అవార్డు వచ్చిన సందర్భంగా ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల ఆధ్వర్యంలో వారికి శాలువా, పులామాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన వనపర్తి జిల్లా టిపియుఎస్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున్, స్కూలు ఉపాధ్యాయులు విజయ్ కుమార్, రామచంద్రుడు, బలపాల విజయ్, సురేష్, జయప్రకాష్, శ్రీనివాసులు, విశ్రాంత ఉపాధ్యాయులు శేఖర్ విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి చర్యలు తీసుకోవాలి

:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

మల్దకల్ సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి డివిజన్) :విద్యార్థులకు మెరుగైన విద్య, నాణ్యమైన భోజనం, అన్ని సౌకర్యాలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం మల్దకల్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని తరగతి గదులు, వంటగది, భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన విద్య అందించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి విద్యార్థి 100 శాతం హాజరు ఉండేలా చూడాలని అన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేందుకు మెనూ ప్రకారం ప్రతి రోజు పౌష్టికాహారం ఇవ్వాలని, ఆహార పదార్థాలు నాణ్యంగా ఉండేలా చూడాలన్నారు. వంట కోసం తాజా కూరగాయలు, నాణ్యత గల సరుకులు మాత్రమే ఎప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని సూచించారు.విద్యార్థుల హాజరును సాంకేతికంగా పర్యవేక్షించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను నిత్యం వినియోగించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అన్నారు. స్పెషల్




ఆఫీసర్ ప్రతి 15 రోజులకు పాఠశాల నిర్వహణ తనిఖీ చేసి రిమార్కులు అందిస్తున్నారని అధికారులు కలెక్టర్ కు తెలిపారు. 10వ, తరగతి చదువుతున్న అనాథ విద్యార్థినితో ప్రత్యేకంగా మాట్లాడి, హాస్టల్‌లో అన్ని వసతులు, సౌకర్యాలు అందిస్తున్నట్లు పేర్కొని, కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ లక్ష్మి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ ప్లానర్స్ ను దళారులతో సమానంగా చూడటం బాధాకరం

నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి నాగర్‌కర్నూల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనను ఖండిస్తున్నట్లు బిల్డింగ్ ప్లానర్స్ అసోసియేషన్, ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు .ప్రజలకు గృహ నిర్మాణ అనుమతుల ప్రక్రియలో మధ్యవర్తులు, దళారుల ప్రమేయంపై హెచ్చరిక ఇవ్వడం సరైన నిర్ణయమని తాము ఇట్టి ప్రకటనను స్వాగతిస్తున్నామన్నారు. అయితే,ఆ ప్రకటనలో బిల్డింగ్ ప్లానర్లను కూడా మధ్యవర్తులు, దళారులతో సమానంగా చేర్చడం అభ్యంతకరమన్నారు. మధ్యవర్తులు, దళారులు చట్టబద్ధమైన అధికారం లేకుండా తమ స్వలాభం కోసం అనధికారికంగా ప్రజలను తప్పుదోవ పట్టించే వ్యక్తుల గురించి ఇచ్చిన ప్రకటనలో బిల్డింగ్ ప్లానర్లను కూడా చేర్చడం పట్ల తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఇలాంటి ప్రకటనలతో వృత్తి గౌరవాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని, ప్రజలలో అనవసరమైన అపోహలు రాకుండా ఉండేందుకు ఈ అంశంపై పత్రికాముఖంగా స్పష్టత ఇవ్వాలని అన్నారు. ప్రజలకు చట్టబద్ధమైన సాంకేతిక సహాన్ని అందించేందుకు మున్సిపల్ కార్యాలయం తో సమన్వయం చేసుకుని పనిచేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని, ఇలాంటి పత్రికా ప్రకటనలు తమ మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని భవిష్యత్తులో ఇలాంటి




చర్యలు పునరావృతం కాకుండా ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.అనంతరం కమిషనర్ నాగిరెడ్డి తో సమావేశమై పత్రికలలో వచ్చిన ప్రకటనపై చర్చించినట్లు బిల్డింగ్ ప్లానర్స్, ఇంజనీర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ ఎల్టిపి, ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోవర్ధన్, ఉపాధ్యక్షులు విక్రమ్ రెడ్డి,కార్యదర్శి షేక్ సమీ, సలహాదారులు శివానంద్,సభ్యులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా ముగిసిన మండల స్థాయి క్రీడల పోటీలు..

దేవరకద్ర సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి మండల పరిధిలోని కోయిల్ సాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉన్నత పాఠశాలలో రెండు రోజుల పాటు నిర్వహించిన 69వ ఎస్ జి ఎఫ్ మండల స్థాయి అండర్ 14, అండర్ 17 క్రీడల పోటీలు మంగళవారం అట్టహాసంగా ముగిసాయి. ఎంతో ఉత్సాహంగా, ఉల్లాసంగా జరిగిన ఈ క్రీడల పోటీల్లో మండల పరిధిలోని ఉన్నత పాఠశాలలు, కేజీబీవి, గురుకుల విద్యాలయాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆ పాఠశాల హెచ్ యం రమేష్ అధ్యక్షత వహించగా యం పి డి ఓ శ్రీనివాస్ రావు, యం ఈ ఓ




బలరాం లు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వహణకు సంపూర్ణ సహకారం అందించిన పాఠశాల ఉపాధ్యాయులు రిషి వెంకటయ్య, గ్రామ పెద్దలను, సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంజిల్ రెడ్డి, పి ఆర్ టి యు టి ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బుచ్చారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, మండల శాఖ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, తపస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, యు టి ఎఫ్ నాయకులు శంకర్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు..



దేవరకద్ర సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి మండల పరిధిలోని అడవి అజిలాపురం గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల నందు మంగళవారం కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని తెలుగు భాష దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. భాషోపాధ్యాయుడు గౌరీ శంకర్రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు భాషకు సంబంధించిన పఠన, లేఖన, ఉపన్యాస, వ్యాసరచన, చిత్రలేఖన, పదంతాక్షరి,మేధో పరీక్ష మొదలైన పోటీలు నిర్వహించి గెలిచిన నవ్య, అనూష, కావేరి, గౌతమి, అభిరామ్, సింధు, శైలజ, వెంకట్ రాములు మొదలగు విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరీష్ కుమార్ రెడ్డి ఉపాధ్యాయ బృందము పాల్గొన్నారు.

## కాళోజీ సేవలు మరువలేనివి




మహబూబ్ నగర్ సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి ) ఎం.వి.ఎస్ కళాశాలలో ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకల కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ డా.ఏనుగు నరసింహా రెడ్డి పాల్గొని కాళోజీ నారాయణ రావు సాహిత్యం ద్వారా చేసిన సేవలను గుర్తు చేసి ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలుగు భాష గొప్ప తనాన్ని విద్యార్థులకు తెలియ చేశారు

## ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇద్దరికీ బిల్లు మంజూరు..

దేవరకద్ర సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి మండల పరిధిలోని గురకొండ గ్రామంలో లో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల బెస్మెంట్ రెంటల్ బిలులు వద్ద సురేఖ భర్త అశోక్ రూ 100000



కంపిలి లక్ష్మి భర్త కంపిలి రాములు 100000 బెస్మెంట్ బిలు వారి అకౌంట్ లో జమ చేయడం జరిగింది. లబ్ది దారులు ఎమ్మెల్యేకు ధన్యవాదములు తెలిపి సంతోషం వ్యక్తం చేసినారు. అదేవిదంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కు పంచాయతీ సెక్రటరీ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హుసేన ప్ప, కృష్ణయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం ముంపు బాధితుల 98 జీవో సాధించడమే నాలక్ష్యం

**బిజెపి రాష్ట్ర నాయకుడు ధారాసింగ్**



**చిన్నంబావి, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** శ్రీశైలం ప్రాజెక్టు భూ నిర్వాసితుల దీర్ఘకాలిక పోరాటానికి కొత్త ఊపిరి లభించింది. నిర్వాసితుల తరఫున తెలంగాణ హైకోర్టు అనుకూల తీర్పు ఇచ్చిన నేపథ్యంలో, భవిష్యత్తులో ఉద్యోగాల్లో చేరబోతున్న ముంపు బాధితులకు ధైర్యం నింపుతూ బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకుడు ధారాసింగ్ గారు నిలబడ్డారు. ఈ సందర్భంలో నిర్వాసితుల తరఫున హైకోర్టులో వాదనలు వినిపించిన న్యాయవాదిని శాలువాతో సన్మానించారు. 40 ఏళ్లుగా ఎవ్వరూ సాధించలేని 98 జీవో కోసం చట్ట%శీ% పరంగా ముందుకు సాగి చివరి అంకానికి చేర్చిన ధారాసింగ్ గారు నిర్వాసితుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. ఏ రాజకీయ పదవి లేకపోయినా మానవతా దృక్పథంతో ముందుకు సాగుతున్న ధారాసింగ్ గారు, ముంపు బాధితుల సమస్యలను తన భుజస్కంధాలపై వేసుకొని అన్ని తానై పోరాడుతున్నారు. తమ సొంత ఖర్చులతో న్యాయపోరాటం నడిపిస్తూ, నిర్వాసితుల జీవితాల్లో వెలుగునింపడం తన అంతిమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. “శ్రీశైలం ప్రాజెక్టు కింద మూడు జిల్లాల్లోని నిర్వాసిత కుటుంబాల కలలను సాకారం చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నాను. 98 జీవోను సాధించి భూకోల్పోయిన వారికి న్యాయం చేయడం నా ధర్మం” అని ధారాసింగ్ గారు అన్నారు. ఈ సందర్భంలో నిర్వాసితులు మాట్లాడుతూ “మా సమస్యను ఎవ్వరూ పట్టించుకోని పరిస్థితుల్లో, ధారాసింగ్ గారు అన్నీ తానై ముందుకు వచ్చి పోరాడుతున్నారు. ఆయన వల్లే మా కలలు నిజం కానున్నాయి. నిర్వాసితుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం” అని తెలిపారు. రాజకీయ పదవులు ఉన్నా లేకున్నా ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలబడి పోరాడాలని మూడు జిల్లాల ప్రజలు ఆశీస్సులు అందించారు. అలాగే రఘుపోల్, భాస్కర్ గారు ఈ సందర్భంగా మాట్లాడుతూ... శ్రీశైలం ముంపు బాధితుల పోరాటం శ్రీశైలం ప్రాజెక్టు ముంపు బాధితుల 40 ఏళ్ల దీర్ఘ పోరాటానికి మలుపు తిరిగే స్థితి ఏర్పడింది. భూములు, ఇళ్లు కోల్పోయి న్యాయం కోసం తరతరాలుగా ఎదురుచూస్తున్న బాధితుల తరఫున హైకోర్టు లో వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది రఘుపోల్ భాస్కర్ మాట్లాడుతూ, “భూములు కోల్పోయిన వారిని మరిచిపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యం, న్యాయం తప్పిపోయిన దారుణం” అని వ్యాఖ్యానించారు. భూములు పోయాయి నష్టపరిహారం రాలేదు శ్రీశైలం డ్యాం నిర్మాణ సమయంలో వేల ఎకరాల వ్యవసాయ భూములు, ఇళ్లు ముంపులో కలిసిపోయాయి. అక్విజిషన్ యాక్ట్ 1949తో పాటు ఈమధ్య కాలంలో భూసేకరణ 2013 చట్టం ప్రకారం తప్పనిసరిగా నష్టపరిహారం ఇవ్వాలి. భూమికి బదులు భూమి ఇవ్వాలి. లేకపోతే మార్కెట్ విలువ ఆధారంగా మూడింతలు చెల్లించాలి. అలాగే ఇళ్లు పోతే కొత్త ఇళ్లు కట్టిపెట్టాలి. ఇది చట్టం స్పష్టంగా చెబుతోంది. కానీ శ్రీశైలం ముంపు బాధితులకు ఇవేవీ ఇవ్వలేదు” అని భాస్కర్ గారు వివరించారు. ఉద్యోగ హక్కు కూడా నిర్లక్ష్యం. ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఏర్పడే ఉద్యోగాల్లో భూములు కోల్పోయిన కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని చట్టం చెబుతోందని ఆయన గుర్తుచేశారు. “చదువుకున్నవారికి చదువుకు తగ్గ ఉద్యోగాలు, చదవని వారికి లస్కర్, అటెండర్ పోస్టులు ఇవ్వాలి. అంతేకాదు, ప్రాజెక్టు లాభాల్లో కనీసం 5 వాటా ఇవ్వాలని చట్టం చెబుతోంది. కానీ అధికారులు, రాజకీయ నాయకులు ఈ హక్కులను పక్కనపెట్టారు. ఇది నిర్వాసితుల పట్ల జరిగిన ఘోర అన్యాయం” అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయపోరాటం ఖర్చులు భరించలేని బాధితులు పేదలు, ఎస్సీ, బీసీ, మైనార్టీ కుటుంబాలకు చెందిన బాధితులు కోర్టులో కేసులు వేయడానికి న్యాయవాదుల ఫీజులు కూడా భరించలేక తల్లడిల్లుతున్నారని రఘుపోల్ భాస్కర్ గారు చెప్పారు. “ప్రతి లాయర్ భారీ ఫీజులు అడుగుతుండగా, నేను మాత్రం నిర్వాసితులకు హామీ ఇస్తున్నాను. మీరు కోర్టు ఫీజులు మాత్రమే చెల్లించండి. నా వంతు సహాయం తప్పక చేస్తాను” అని న్యాయవాది భాస్కర్ గారు భరోసా ఇచ్చారు. ధారాసింగ్ ముందడుగు బాధితులకు న్యాయం దిశగా, ఈ సందర్భంలో బిజెపి రాష్ట్ర నాయకుడు ధారాసింగ్ గారి పాత్రను న్యాయవాది ప్రత్యేకంగా ప్రస్తావించారు. “దశాబ్దాలుగా ఎవ్వరూ పట్టించుకోని 98 జీవో సమస్యపై ధారాసింగ్ గారు ముందుకొచ్చారు. ఆయన కృషి వల్లే నిర్వాసితుల సమస్య నేడు చట్టపరంగా ముందుకు కదులుతోంది. ఇది ఒక గొప్ప ఉద్యమానికి న్యాయం అయినట్టే” అని అన్నారు. నిర్వాసితుల ఆనందం న్యాయవాది భరోసా ఇచ్చిన వెంటనే బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ, “మా గోసను నిజంగా విన్నది భాస్కర్ సార్ మాత్రమే. మా వెంటే ఉన్నది ధారాసింగ్ గారు మాత్రమే. ఈ ఇద్దరు కలసి మమ్మల్ని న్యాయం దిశగా నడిపిస్తున్నారు” అని హర్షం వ్యక్తం చేశారు. 40 ఏళ్లుగా, ముంపు బారిన పడిన కుటుంబాలకు ఇప్పుడు వెలుగుకిరణం కనిపిస్తోంది. నష్టపరిహారం, ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, ఉద్యోగ హక్కు, 98 జీవో కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల నిర్వాసితులు గౌరవ అధ్యక్షులు, పెబ్బేటి నారాయణరెడ్డి, కె. డాగోజీ రావు. గోవిందు రంగస్వామి గోపాల్ నాయుడు శీను సుధాకర్ నిర్వాసితులు దాదాపు భారీ సంఖ్యల పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

**-డీఈవో రమేష్ కుమార్**



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి** ఉపాధ్యాయులు తమ విధులపట్ల అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించి ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దాలని డీఈవో రమేష్ కుమార్ అన్నారు. మంగళవారం తాడూర్ మండలంలోని ఇంద్రకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఇఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను తరగతి గదులను, ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించి, అనంతరం వంటసామగ్రిని, వంట గదిని పరిశీలించి సూచనలు చేసి, అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం, తీసుకుని వ్యక్తిగత పరిశుభ్రత పాటించి బాగా చదువుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి బోధనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

## 13 న జాతీయ లోక్ అదాలత్



**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జాతీయ న్యాయ సేవాధికర సంస్థ, హైదారాబాద్ ఆదేశాల మేరకు తేదీ 13.09.2025 న మహబూబ్ నగర్ జిల్లా లోని అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని డిస్ట్రిక్ అడిషనల్ సేశన్ జడ్జి కే కళ్యాణ్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. కోర్టులందు పెండింగ్ లో ఉన్న కేసులు కానీ ఇదివరకు కోర్టు ముందుకు రాని కేసులు కానీ పరిష్కరించుకునే/రాజీ చేసుకునే వేదిక ఈ లోక్ అదాలత్, లోక్ అదాలత్ కేసు దాఖలు చేసినప్పుడుకోర్టు రుసుము చెల్లంచాల్సిన అవసరం లేదు. న్యాయస్థానంలో పెండింగ్లో ఉన్న సివిల్ కేసు లోక్ అదా ల త్ కి పంపబడి, ఆ తర్వాత పరిష్కరించబడినట్లయితే, వాస్తవానికి కోర్టులో చెల్లించిన కోర్టు రుసుము కూడా పార్టీలకు తిరిగి చెల్లించబడుతుంది. లోక్ అదాలత్ ద్వారా ఇరువర్గాలు తక్షణ పరిష్కారం పొందవచ్చు మరియు ఇరు వర్గాలు గెలిచినట్టే, ఈ లోక్ అదాలత్ ద్వారా సమయం మరియు డబ్బు వృధా కాకుండా ఉంటుంది మరియు లోక్ అదాలత్ తీర్పుతో ఇరు పక్షాల మధ్య మంచి సంబంధాలు ఏర్పడుతాయి. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి పడ దగ్గ క్రిమినల్ కేసులు సివిల్ కేసులు కుటుంబ తగాద కేసులు, డబ్బు రికవరీ కి సంబందించిన కేసులు, మోటర్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, మరియు ప్రి లిటీగేషన్ కేసులను, ఈ పెట్టీ కేసులను , డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను, చెక్ బౌన్స్ కేసులను, బ్యాంకు కేసులను మరియు బీఎస్ఎన్ఎల్ ప్రిలిటీగేషన్ కేసులను మరియు స్పెషల్ ఎన్ ఐ యాక్ట్ కేసులను, ఇతర రాజీకి వీలున్న కేసులు సులభంగా పరిష్కరించుకోవచ్చు. ఇందుకోసం మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా ( 08) బెంచిలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీ మార్గం ద్వారా పరిష్కారం చేస్తారు. ఇప్పటికే 1748 కేసులను గుర్తించి నోటీసులు జారీ చేసినారు. ఇప్పటివరకు సుమారుగా 525 కేసులు పరిష్కరించబడ్డాయి. ఇన్స్యూరెన్స్ కంపనీలు, పోలీసు శాఖతో బ్యాంకు మేనేజర్లతో పలు సమావేశాలు నిర్వహించినారు. జాతీయ లోక్ అదాలత్ తేదీ:13.09.2025 ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించబడుతున్నాయి. కావున ఈ అవకాశాన్ని కక్షిదారులు, న్యాయవాదులు, సామాన్య ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోగలరని ప్రకటనలో తేలియజేశారు.

## కొప్పునూరు గ్రామంలో ఘనంగా బోనాల పండుగ



**చిన్నంబావి, మండలం సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో మంగళవారం సంప్రదాయబద్ధంగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరంతా ఊరేగింపుగా తిరుగుతూ పోచమ్మ, సుంకులమ్మ ఆలయాలకు చేరుకొని అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. కోలు, మేకపోతులు బలిచేసి మొక్కలు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ఆడపడుచులు, పెద్దలు, రైతులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొని పండుగను మరింత వైభవోపేతంగా మార్చారు. ఈ సందర్భంగా గ్రామం అంతా నృత్యాలతో సందడి వాతావరణంగా మారింది.

# గిరిజనులకు సాధికారత కల్పించడమే ఆది కర్మయోగి అభియాన్ మిషన్

: జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఆది కర్మయోగి అభియాన్ మిషన్ ను గ్రామస్థాయిలో మూవ్ మెంట్ లాగా అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న గిరిజనులకు సాధికారత కల్పించడం, ప్రతిస్పందనాత్మక పాలనను బలోపేతం చేయడం, స్థానిక నాయకత్వ అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ ఆది కర్మ యోగి అభియాన్ ను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో కార్యాలయంలో ఆది కర్మయోగి అభియాన్ మిషన్ పై మిషన్ భగీరథ, విద్య, వైద్య, డిఆర్డిఓ, గిరిజన సంక్షేమ, మహిళా సంక్షేమ, అటవీ తదితర శాఖల అధికారులతో జిల్లా స్థాయి అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లాలో 10 మండలాల్లోని 25 గిరిజన గ్రామాలను ఆదికర్మ యోగి అభియాన్ మిషన్ కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ప్రతిష్ఠాత్మకమైన సుపరిపాలనకు 7 శాఖల సమన్వయంతో ప్రతి పౌరునికి ప్రభుత్వ పథకాలు అందేలా పర్యవేక్షణ చేయాలని తెలిపారు. డిస్ట్రిక్ ప్రాసెస్ ల్యాబ్ గా ఎంపిక చేసిన సిబ్బందికి కార్యక్రమ అమలుపై 15 అంశాలపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లా ట్రైనర్ లు 10,11,12 తేదీల్లో మండల బ్లాక్ ట్రైనర్ లకు శిక్షణ నిస్తారు. బ్లాక్ ట్రైనర్ లు, గ్రామ స్థాయిలో శిక్షణ నిస్తారని తెలిపారు. అవగాహన పొందిన సిబ్బంది గిరిజన ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పనకు చేపట్టబడిన ఈ పథకాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో గ్రామస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ విజయవంతం చేయాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుపరిపాలన, సేవల్లో పారదర్శకంగా ఉండాలన్న లక్ష్యంతో చేపట్టారని తెలిపారు. అర్హులకు సంక్షేమ పథకాలు అమలయ్యేలా పనిచేయటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యామని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని, ఈ కార్యక్రమం ద్వారా గిరిజనుల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అన్ని శాఖల సిబ్బంది ఆదికర్మ యోగి మిషన్ పై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని, ఎంపిక చేసిన గిరిజన గ్రామాల్లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు విద్య అక్షరాస్యత, వైద్య సౌకర్యాలు, త్రాగు నీటి



సౌకర్యం, గృహ నిర్మాణం, గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా జీవనోపాధి కార్యక్రమాలు, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా మహిళలు, పిల్లలకు, పోషణ సేవలు, వ్యవసాయ, అటవీ శాఖ ద్వారా కార్యక్రమాలు పక్కాగా సంతృప్త స్థాయిలో ఎం.పి.డి.ఓ లు నాయకత్వంలో మండల స్థాయిలో సమర్థంగా అమలు చేయాలని అన్నారు. ఏదైనా సమస్య ఒక శాఖ దృష్టికి వచ్చినట్లయితే ఆ శాఖ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. వచ్చిన ప్రజల సమస్యలను సులభంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవటమే మన ముందున్నటువంటి ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. ఈ మూడు రోజుల అవగాహన కార్యక్రమంలో సమగ్ర కార్యాచరణ తయారుచేసి అన్ని గ్రామ పంచాయతీల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఆది కర్మ యోగి కార్యక్రమంలో భాగంగా గిరిజన గ్రామాల్లో పాలన, సేవలను అమలు చేసేందుకు శిక్షణ పొందిన కార్యకర్తలను నియమించ నున్నామన్నారు. గిరిజన గ్రామాల్లో కమ్యూనిటీ భాగస్వామ్యంతో సాధికారత కల్పించే లక్ష్యంతో ఆది కర్మ యోగి సిద్ధాంతం అమలు చేయనున్నామని చెప్పారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, ఆరోగ్యం, జీవనోపాధిలో అంతరాలను తగ్గించేందుకు ఆది కర్మ యోగి కార్యక్రమం ద్వారా చర్యలు చేపడతామన్నారు. గిరిజన భాషలు, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో అభివృద్ధిని ప్రోత్సహించనున్నామని చెప్పారు. ఈ కార్యక్రమాల అమలు ద్వారా గ్రామస్థాయిలో మంచి ఫలితాలు రావాలని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా ప్రభారి ప్రదీప్ కుమార్ సింగ్, జడ్.పి.సి.ఈ.ఓ వెంకట రెడ్డి, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె జనార్ధన్, డీఈఓ ప్రవీణ్ శిశు సంక్షేమ అధికారి జరీనా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజాకవి కాళోజీ జయంతి వేడుకలు




**ప్రజా జ్యోతి /కృష్ణ సెప్టెంబర్ /9/2025** కృష్ణ మండల కేంద్రంలో జరుగుతున్న ఉపాధ్యాయుల సమావేశంలో గౌరవ మండల విద్యాధికారి శ్రీ నిజాముద్దీన్ , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ గణేశ్ సింగ్ , కిశోర్ కుమార్ మరియు అన్ని పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొని ప్రజా కవి స్వర్గీయ కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఆయన జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. తెలంగాణ భాషా దినోత్సవ ప్రాముఖ్యతను తెలియజేసి, విద్యార్థులలో తెలంగాణ యాసను, నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. ఆయన కాలాన్ని ఆయుధంగా మార్చుకుని తన కవిత్వం, రచనల ద్వారా ప్రజలకు చైతన్యం కల్పించిన మహనీయుడు ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని, తెలంగాణ ఉద్యమం ఊపిరిగా జీవించిన ప్రజాకవి, తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం కాళోజీ నిరంతరం కృషి చేశారని, తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తి నింపారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో దండు శేఖర్, వి రామకృష్ణ, యన్ శివరాజ్, సూర్యకాంత్, ఈరన్న, శ్రీనివాస్,రవి కుమార్ ఖాసీంఅలీ, గంగాధర్, మోహన్, వినోద్, కల్యాణి, అనిత, అమృత,స్వాతి, పద్మావతమ్మ, జ్యోతి, శోభారాణి, అమీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో పాలన మూడు కేసులు.. ఆరు బెదిరింపులు అన్నట్టుగా సాగుతుంది..

మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**దేవరకద్ర సెప్టెంబర్ 9 ప్రజాజ్యోతి** దేవరకద్ర లో పాలన మూడు కేసు లు,ఆరు బెదిరింపులు అన్నట్టు సాగుతుందని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. దేవరకద్ర మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి పై అక్రమ కేసు పెట్టి జైలుకు పంపిన కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం కోర్టు బెల్ మంజూరు చేయడంతో 20 రోజుల తర్వాత జిల్లా జైలు నుండి విడుదలైన నరసింహారెడ్డికి ఆల స్వాగతం పలికి విలేకరులతో మాట్లాడారు. తదుపరి ఆయన మాట్లాడుతూ ఒక పథకం ప్రకారం బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు జెట్టి నరసింహారెడ్డి పై అక్రమ కేసు నమోదు చేశారని ఆయన చెప్పారు. స్టేషన్ బెయిల్ ఇచ్చే అవకాశం ఉన్నా పార్టీ మారలేదని కక్ష్యతో జైలు కి పంపారని ఆయన చెప్పారు. పోలీసులు పార్టీ మారమని అడుగుతున్నారంటే జిల్లా లో ఏం జరుగుతుందని వారికి తెలియదా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో పోలీసు రాజ్యం నడుస్తోందని ఆయన తెలిపారు. ఈ అక్రమ కేసులు,వేధింపులు,బెదిరింపులు, దాడుల అంశం సీఎం దృష్టికి వెళ్లడం లేదా? అని ఆయన ప్రశ్నించారు. కేసుల అంశం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళడం జరిగిందని ఆయన తెలిపారు. అక్రమ కేసులను అన్ని విధాల ఎదుర్కొనేందుకు మేము సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు. ఈ అక్రమ కేసులకు, జరుగుతున్న పరిణామాలకు స్థానిక ఎమ్మెల్యే మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే కు ఇదేం శాడిజం. నిత్యం వేధింపులకు దిగుతున్నారని ఆయన అన్నారు. అభివృద్ధి చేయమని ప్రజలు అవకాశం ఇచ్చారని ఆయన చెప్పారు. వ్యాపారస్థులు ,కల్లు,వైన్స్,రేషన్ షాప్స్, క్రషర్ యజమానులను ఇలా అందరినీ బెదిరిస్తున్నారని ఆయన తెలిపారు. సోషల్ మీడియా పోస్ట్ లు చేస్తే పోలీసు స్టేషన్ కి పిలిచి కొడుతున్నారని ఆయన తెలిపారు. పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించండి అని ఆయన సూచించారు. తప్పు చేస్తే కేసు పెట్టండి.ఇలా చిన్న చిన్న కారణాలకు వేధించొద్దు అని ఆయన అన్నారు. దేవరకద్ర లో 20 నెలల తరువాత కూడా మేము తెచ్చిన నిధులతో కట్టినవి ప్రారంభిస్తున్నార ని ఆయన తెలిపారు. తదుపరి మండల కేంద్రంలో రాత్రి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బాణసంచా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీశైలం 98 వ జీఓ, సాధించడమే నా లక్ష్యం బిజెపి రాష్ట్ర నాయకులు ధారాసింగ్

-న్యాయం కోసం పట్టు విడువని విక్రమార్కుడిలా కదిలిన నాయకుడు
-బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ధారాసింగ్
-నిర్వాసితుల హర్షం



**చిన్నంబావి,మండలం సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కారణంగా భూములు, ఇళ్లు కోల్పోయి నాలుగు దశాబ్దాలుగా న్యాయం కోసం పోరాడుతున్న నిర్వాసితులకు కొత్త వెలుగుకిరణం కనిపిస్తోంది. ఈ పోరాటంలో 98 జీవో సాధన కోసం అహర్నిశలు కృషి చేస్తున్న బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు ధారాసింగ్ గారు నిర్వాసితులకు ధైర్యం నింపుతున్నారు. ఇటీవల హైకోర్టు నుండి అనుకూల తీర్పు వెలువడటంతో, భవిష్యత్తులో ఉద్యోగాలు, నష్టపరిహారం, పునరావాసం వంటి అంశాల్లో న్యాయం దిశగా అడుగులు పడనున్నాయి. ఈ సందర్భంగా ధారాసింగ్ గారు మాట్లాడుతూ "నాలుగు దశాబ్దాలుగా న్యాయం కోసం వెయిటింగ్‌లో ఉన్న నిర్వాసితుల కలలు నెరవేర్చడమే నా ధర్మం. శ్రీశైలం ముంపు కింద మూడు జిల్లాలకు చెందిన భూములు కోల్పోయిన కుటుంబాల కోసం పోరాడి 98 జీవోను సాధించడమే నా అంతిమ లక్ష్యం. నా సొంత ఖర్చులతోనే ఈ న్యాయపోరాటం నడుపుతున్నాను. నిర్వాసితుల జీవితాల్లో వెలుగునింపడం కోసం ఎలాంటి రాజకీయం లేకుండా మానవతా దృక్పథంతో పనిచేస్తున్నాను" అని స్పష్టం చేశారు. ధారాసింగ్ గారు హైకోర్టులో నిర్వాసితుల తరపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది రఘుపోల్ భాస్కర్ గారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. భాస్కర్ వ్యాఖ్యలు "ఇది నిర్వాసితుల కోసం చారిత్రక మలుపు" ఈ సందర్భంగా న్యాయవాది రఘుపోల్ భాస్కర్ మాట్లాడుతూ "భూములు, ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వకపోవడం ప్రభుత్వాల నిర్లక్ష్యం, న్యాయం తప్పిపోయిన దారుణం. ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్ ప్రకారం భూమి కోల్పోతే భూమి ఇవ్వాలి. లేకుంటే మార్కెట్ విలువ ఆధారంగా మూడింతలు చెల్లించాలి. అలాగే ఇళ్లు కోల్పోయిన వారికి కొత్త ఇళ్లు ఇవ్వాలి. అంతేకాకుండా ప్రాజెక్టు ఉద్యోగాల్లో నిర్వాసితులకు ప్రాధాన్యత ఇవ్వాలని చట్టం చెబుతోంది. కానీ ఇవేవీ అమలుచేయలేదు. ఇది ఘోర అన్యాయం" అని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఆయన మాట్లాడుతూ"నిర్వాసితులు చాలా పేదవారు. ఎస్సీ, ఎస్టి బీసీ, మైనార్టీ కుటుంబాలు కోర్టులో కేసులు వేసే స్తోమత కూడా లేని స్థితి. ప్రతి లాయర్ భారీ ఫీజులు అడుగుతుంటే, నేను మాత్రం నిర్వాసితులకు ఒక హామీ ఇస్తున్నాను. మీరు కోర్టు ఫీజులు మాత్రమే చెల్లించండి. మిగతా సహాయం నా వంతుగా చేస్తాను" అని భరోసా ఇచ్చారు. ధారాసింగ్ గారి పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ "దశాబ్దాలుగా ఎవరూ పట్టించుకోని 98 జీవో అంశంపై ధారాసింగ్ గారు ముందుకొచ్చారు. ఆయన కృషి వల్లే నిర్వాసితుల సమస్య నేడు చట్టపరంగా ముందుకు కదులుతోంది. ఇది గొప్ప ఉద్యమానికి న్యాయం అయినట్టే" అని అన్నారు. నిర్వాసితుల హర్షం ఈ సందర్భంగా నిర్వాసితులు మాట్లాడుతూ "మా గోసను నిజంగా విన్నది భాస్కర్ సార్ మాత్రమే. మా వెంటే నిలబడ్డది ధారాసింగ్ గారు మాత్రమే. ఈ ఇద్దరి కలిసి చేసిన కృషితో మాకు న్యాయం తప్పక దక్కుతుందని నమ్ముతున్నాం" అని సంతోషం వ్యక్తం చేశారు. 40 ఏళ్ల పోరాటానికి కొత్త ఊపిరి. 1980లలో శ్రీశైలం డ్యాం నిర్మాణం సమయంలో వేల ఎకరాల వ్యవసాయ భూములు, వందలాది ఇళ్లు ముంపులో కలిసిపోయాయి. కానీ ఇప్పటి వరకు నష్టపరిహారం, పునరావాస ప్యాకేజీ, ఉద్యోగ హక్కులు నిర్వాసితులకు అందలేదు. ధారాసింగ్ భాస్కర్ కలయికతో ఇప్పుడు నిర్వాసితుల్లో కొత్త ఆశలు రేకెత్తుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల నిర్వాసిత నాయకులు పెబ్బేటి నారాయణరెడ్డి, కె. దాగోజీ రావు, గోవిందు గోపాల్ నాయుడు, రంగస్వామి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. మూడు జిల్లాల నుండి భారీ సంఖ్యలో ప్రజలు హాజరై ధారాసింగ్ గారికి అభినందనలు తెలియజేశారు.

# కుష్టు వ్యాధి రహిత సమాజానికి కృషి చేయాలి



**పెబ్బేరు సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి ):** పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రముకు రాష్ట్ర కుష్టు వ్యాధి నివారణ బృందం వచ్చినారు, కుష్టు వ్యాధి రహిత సమాజం కొరకు వైద్య సిబ్బందితోపాటు సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర కుష్టు వ్యాధి బృంద సభ్యులు పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ అక్కడ వైద్య సిబ్బందికి, ఆశాలకు ఈ వ్యాధిపై అవగాహన కల్పించారు మరియు ఈ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి మల్టీ డ్రగ్ తెరపీ మాత్రలు చికిత్స అందించినచో ఈ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని మరియు అంగవైకల్యం రాకుండా నివారించవచ్చని తెలియజేసినారు, అలాగే గ్రామంలో కుష్టు వ్యాధి సర్వేపై పూర్తిగా అవగాహన కల్పించారు తర్వాత ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కుష్టు వ్యాధి ఉన్న వారిని పరిశీలించినారు మరియు లెప్రసీ రికార్డ్స్ మరియు రిపోర్టులు పరిశీలించి తగు సూచనలు చెప్పినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బృంద సభ్యులలో జూనియర్ వైద్యాధికారి డాక్టర్ సంపత్,




జిల్లా పారామెడికల్ అధికారి వెంకటేశ్వర చారి, సకలరెడ్డి, కృష్ణయ్య, స్టాటికల్ ఆఫీసర్ సురేష్, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రవళిక, హెల్త్ సూపర్వైజర్ స్వరూప, పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, తిరుపతయ్య, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ " వేడుకలు




**మహబూబ్ నగర్ సెప్టెంబర్ 09 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** స్థానిక ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ పీజీ కళాశాలలో మంగళ వారం తెలుగు విభాగం ఆధ్వర్యంలో కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాలలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వి. రాజేంద్రప్రసాద్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ కాళోజీ జీవిత విశేషాలు తెలియజేస్తూ, ఆయన తన కలం ద్వారా జాతీయోద్యమ ,తెలంగాణ సంగ్రామంలో తన బాణి నీ, వాణి నీ వినిపించి పలుమార్లు జైలు జీవితాన్ని అనుభవించి, ప్రజలను తన కవితల ద్వారా చైతన్యపరిచి, ప్రజల గొడవే నా గొడవగా తన అక్షరాలని కవిత్వానికి ఊపిరిగా ఊది "ఉద్యమమే ఊపిరిగా ఊపిరే ఉద్యమంగా" బ్రతికినంత కాలం ప్రజల పక్షాన నిలిచి ప్రభుత్వాన్ని ధిక్కరించిన వ్యక్తి కాళోజీ అని అన్నారు. తెలుగు విభాగాధిపతి డాక్టర్ ఎల్. లక్ష్మీనరసింహారావు, కాళోజీ కవితలా ద్వారా విద్యార్థులను ఉత్తేజపరుస్తూ, యువ ఓటర్ల ఎటువంటి నాయకుని ఎన్నుకోవాలో , సరళమైనటువంటి రీతిలో అందరికీ అర్థమయ్యే విధంగా ఆనాటి యోగివేమన పద్యాలు ఎలా ఉన్నాయో , కాళోజీ కవితలు కూడా అలాగే ఉన్నాయి, అంటూ "పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది "అన్న విధంగా బ్రతికినంత కాలం తెలంగాణ ప్రజల అస్తిత్వాన్ని గురించి పోరాడిన తొలి పొద్దు కాళోజీ అని సభాముఖంగా తెలియజేశారు. ఈ వేదిక పైన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అమీనా ముంతాజ్ మేడం కి, మరియు ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీదేవి కి తెలుగు విభాగం, ప్రభాకర్, కృష్ణుడు, మల్లికార్జున్, మధుసూదన్ శర్మ, మద్దిలేటి, కేశవర్ధన్ గౌడ్ మరియు ఇతర అధ్యాపక సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## దొడ్ల రాధారెడ్డి కి మల్టీపుల్ అవార్డు




**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి** గత సంవత్సరం నాగర్ కర్నూల్ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా పని చేసి చక్కని సేవకార్యక్రమాలు నిర్వహించిన దొడ్ల రాధారెడ్డి కి మల్టీపుల్ అవార్డు వరించింది. సోమవారం రాత్రి కొంపల్లిలోని ఒక ప్రైవేట్ ఇంటర్నేషనల్ డైరెక్టర్లు బాబురావు, సునీల్ కుమార్, మల్టీపుల్ చైర్మన్ రాజిరెడ్డి, గవర్నర్ కోటేశ్వరరావు చేతుల మీదుగా్నారు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, పాఠశాలలకు మంచినీటి ట్యాంకులు, అనాధ ఆశ్రమాలకు చేయూత, సరస్వతీ దేవాలయంలో లక్ష రూపాయలతో వాటర్ ప్యూరిఫైర్, సరైన సమయంలో డిస్ట్రిక్ట్ కి, ఇంటర్నేషనల్ కి సంబందించిన రుసుములు చెల్లించడం, లయన్స్ డిస్ట్రిక్ట్ కు సపోర్ట్ మరియు అన్ని విభాగాలలో మొదటగా నిల్చినందుకు ఈ అవార్డు వరించింది. ఈ సందర్భంగా రాధా రెడ్డి మాట్లాడుతూ చాలా తక్కువ మందిని వరించే ఈ అవార్డు కు నన్ను ఎంపిక చేయడం చాలా సంతోషం కలిగించే విషయం అని, ఈ అవార్డుకు ఎంపిక చేసిన డిస్ట్రిక్ట్ గవర్నర్ కోటేశ్వరరావుకు, అవార్డు రావడానికి కారణమైన నాగర్ కర్నూల్ క్లబ్ సభ్యులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. అవార్డు పొందిన రాధా రెడ్డి ని మాజీ గవర్నర్ రాధాకృష్ణ,డిస్ట్రిక్ట్ మెంబర్షిప్ కోఆర్డినేటర్ హకీమ్ విశ్వప్రసాద్,మాజీ రీజియన్ చైర్మన్లు తెప్ప శ్రీను, రాజవర్ధన్ రెడ్డి, మాజీ, ప్రస్తుత అధ్యక్షులు నరేందర్ రెడ్డి, క్లబ్ సభ్యులు అభినందించారు.

# 24వ, వార్డ్ లో పడకేసిన పారిశుద్యం

**-భూ గర్భ డ్రైనేజీలు అస్థవ్యస్థం**
**-రోడ్లపైనే పారుతున్న మురుగు నీరు**
**-పట్టించుకోని మున్సిపల్ అధికారులు**
**-ఇబ్బందులు పడుతున్న కాలని ప్రజలు**

**నాగర్ కర్నూల్ (టౌన్) : సెప్టెంబర్ 09 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ మున్సిపల్ పరిధిలోని 24వ, వార్డులో అండర్ గ్రౌండ్ డ్రైనేజిలు అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పూడుకుపోవడంతో మురుగునీరు ప్రవహించే మార్గం లేక డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి. డ్రైనేజీలు, కాలకుల నుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పుడు ఎలాంటి రోగాల బారిన పడతామో అని కాలనీవాసులు భయాందోళనలకు గురవుతున్నారు.అస్త వ్యస్త డ్రైనేజీల కారణంగా ప్రతి రోజు మురుగునీటి మధ్య సహజీవనం సాగిస్తున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన తో రోగాల బారిన పడుతున్నా అధికారులు, పాలకులు మాత్రం ఏలాంటి చర్యలు చేపట్టడం లేదని కాలనివాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను అధికారులదృష్టికి తీసుకెళ్లినా వారిలో స్పందన కనిపించడం



లేదని,ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మునిసిపల్ అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని, దీనికి ఈ సమస్యే నిదర్శనమని కాలని ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకులు స్పందించి 24వ, వార్డులో మురుగునీరు ప్రవహించే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్య పై చర్యలు చేపట్టి తమ ఇబ్బందులను తొలగించాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు.

# ఆ ఎమ్మెల్యే ఆడ, మగ... ఏ జాతికి చెందిన వాడు ??

**పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తయ్యాయి**
**ముఖ్యమంత్రి అయిన తర్వాత పాలమూరు జిల్లాకు ఒరగపెట్టింది ఏంటి!!**
**బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్**

**జడ్చర్ల , సెప్టెంబర్ 09, ప్రజా జ్యోతి :** మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లాకు చెందిన ఓ ఎమ్మెల్యే నేను పార్టీ మారలేదు అని, తాను ఏ పార్టీ నుండి గెలిచానో అదే పార్టీ నాది అని, మరోసారి అభివృద్ధి పార్టీ అంటాడు, అసెంబ్లీ సమావేశాలలో కాంగ్రెస్ నాయకులు కేసీఆర్ ను నానా మాటలు అంటుంటే ఆ ఎమ్మెల్యే ఎందుకు అడ్డుకోలేదు.. పార్టీ కార్యక్రమాలకు ఎందుకు హాజరు కావడంలేదని కేటీఆర్ ప్రశ్నించారు. సృష్టిలో ఆడ.. మగతోపాటు మరో జెండర్ కూడా ఉంటుంది. మరి పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏ కోవకు చెందుతారో అర్థం చేసుకోవాలని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. మంగళవారం జడ్చర్లలో మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఏ సమావేశానికి వెళ్ళినా.. నేను పాలమూరు బిడ్డను.. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయకుంటే చరిత్ర నన్ను క్షమించదు అంటాడు. 22 నెలలు అవుతున్న పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు పనులను పూర్తి చేయకుండా ఎందుకు పడావు పెట్టారో..!? చెప్పాలి అని గత అసెంబ్లీ ఎన్నికలలో ఈ ప్రాంత బిడ్డ ముఖ్యమంత్రి అయితే ఆరు గ్యారెంటీలు అమలు అయ్యి మా సమస్యలు పూర్తిగా తీరుతాయి.. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి అవుతాయని.. ఆశించారు. అందుకే ఉమ్మడి పాలమూరు జిల్లాలో 14 అసెంబ్లీ స్థానాలకు.. 12 స్థానాలలో మీ పార్టీ అభ్యర్థులను గెలిపించి.. అధికారాన్ని కట్టబెట్టడంలో కీలక పాత్ర పోషించారు. మరి ఈ 22 నెలల కాలంలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు ను పడావు పెట్టడంలో ఆంతర్యం ఏమిటి అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ కోసం మీ మామగారు జైపాల్ రెడ్డి చేసిన పోరాటాలు ఏమిటో..? పాలమూరు. -రంగారెడ్డి ప్రాజెక్టుతో ఆయనకున్న సంబంధం ఏమిటో ..? ప్రజలకు తెలుసు. ప్రాజెక్టుకు మాత్రం జైపాల్ రెడ్డి పేరు పెట్టారు. మీ మామగారి పేరు పెట్టి కూడా పనులను ఆపేశారు. కెసిఆర్ హయాంలో పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు సంబంధించి 90 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయకుండా పడావు పెట్టి.. ఈ ప్రాంత ప్రజల నోళ్ళల్లో మన్ను కొడుతున్నారు అని కేటీఆర్ ఆరోపించారు. కేఎస్ఐ, బీమా, నెట్టెంపాడు ప్రాజెక్టులను పూర్తి చేసి ఎనిమిది లక్షల ఎకరాలకు సాగునీటిని అందించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కింది అన్నారు.



పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేస్తే పేరు కేసీఆర్ కు వస్తుందని భావించి పనులు నిలిపివేశారని కేటీఆర్ ఆరోపించారు. కాళేశ్వరానికి సంబంధించి 85 పిల్లర్లలో రెండు పిల్లర్లు కూలిపోతే.. లక్ష కోట్ల అవినీతి జరిగిందని జాతీయ.. అంతర్జాతీయ స్థాయిలో హంగామా చేస్తున్నారు.. మరి పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు పరిస్థితి ఏంటి అని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టును పడావు పెట్టి ఎటువంటి అనుమతులు లేకుండా నారాయణపేట- కొడంగల్ ప్రాజెక్టు పనులను రూ.4000 కోట్లతో చేపట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజలు విషయాలు అన్నీ గమనిస్తున్నారు.. ఉమ్మడి పాలమూరు జిల్లా ప్రజల సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే పోరాటాలు చేయడానికి కార్యాచరణ రూపొందిస్తామని కేటీఆర్ చెప్పారు. పార్టీ మారిన పదిమంది ఎమ్మెల్యేలు వారు ఏ పార్టీయో.. చెప్పుకోలేని పరిస్థితులలో ఉన్నారు. ఇటీవల పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ అవును మేము 10 మంది ఎమ్మెల్యేలను పార్టీలో చేర్చుకున్నాం అని చెప్పాడు. చర్యలు తీసుకోవడానికి స్పీకర్ కు ఇంతకన్నా మరి ఇంకేం ఆధారం కావాలి అని దుయ్యబట్టారు. సమావేశంలో మాజీ మంత్రులు నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మర్రి జనార్దన్ రెడ్డి, ఎస్. రాజేందర్ రెడ్డి, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పాలాది సారిక, కౌన్సిలర్లు ప్రశాంత్ రెడ్డి, దేవా, బుక్క మహేష్, రఘురాం గౌడ్, శశి కిరణ్, జ్యోతి కృష్ణారెడ్డి, హరిచైతన్య గౌడ్, లత నేతలు పాలాది రామ్మోహన్, వంగూరి నరసింహ యాదవ్, శ్రీకాంత్, ఇంతియాజ్, భూత్పూర్ మాజీ ఎంపీపీ సత్తూరు చంద్రశేఖర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు రఘుపతి రెడ్డి, పర్వత్ రెడ్డి, కరాటే శ్రీను, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బ్లాక్ మార్కెట్ కి తరలిస్తే చర్యలు తప్పవు

**యూరియా పంపిణీ పై ప్రత్యేక నిఘాను ఉంచండి**
**వ్యవసాయ అధికారులు పూర్తిస్థాయిలోబాధ్యతాయుతంగా పనిచేయండి**
**యూరియా నిల్వలు, సరఫరాపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**



**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ప్రభుత్వ ప్రవేట్ డీలర్లు యూరియా కొరతను కృత్రిమంగా సృష్టించి బ్లాక్ మార్కెటింగ్ కు తరలిస్తే అట్టి వారిపై పీడియాక్టు నమోదు చేస్తామని కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లాలో యూరియా పూర్తిస్థాయిలో పారదర్శకంగా జరిగేలా పంపిణీపై చర్యలు చేపట్టాలని సంబంధిత వ్యవసాయ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఎరువుల దుకాణాల వద్ద అధికారులు నిఘా పెంచి, రైతులకు యూరియా సమయానికి అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్లో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా వ్యాప్తంగా యూరియా లభ్యత, డిమాండ్, సరఫరాపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ఎక్కువ డిమాండ్ ఉన్న ప్రాంతాల వివరాలను అధికారుల నుండి సేకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యూరియా కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులు, బ్లాక్ మార్కెటింగ్లో పాల్పడే వారిపై పీడీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రాథమిక సహకార సంఘాల్లో ఉన్న స్టాక్, డిమాండ్, సరఫరా వివరాలను ఐఎఫ్ఎంఎస్ పోర్టల్లో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. పంపిణీ జరిగే కేంద్రాల్లో వీఆర్వోలు పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 5.38 లక్షల ఎకరాల్లో పంట సాగు జరిగిందని, 40,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటివరకు 19,859 మెట్రిక్ టన్నులు అందాయని, ఇంకా 15,885 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందని చెప్పారు. ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియాను రైతులకు వెంటనే విక్రయించాలని సూచించారు. ఎరువులు అమ్మే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులు పంటల సాగు విస్తీర్ణం ఆధారంగా మాత్రమే యూరియాను వినియోగించుకోవాలని సూచిస్తూ, అధిక మొత్తంలో యూరియా నిల్వ ఉంచకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. అవసరానికి మించి ముందుగానే ఎరువులు కొనుగోలు చేయడం వలన దుకాణాల వద్ద రద్దీ ఏర్పడుతుందని రైతులు అవసరాన్ని బట్టి మాత్రమే కొనుగోలు ఆ విధమైన అవగాహన వ్యవసాయ అధికారులే కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో నానో యూరియా వినియోగంపై అవగాహన పెంచాలని, ఇప్పటివరకు రైతులకు 12,000 లీటర్ల నానో యూరియాను అందించినట్లు కలెక్టర్ వివరించారు. నానో యూరియా వాడకం వల్ల దిగుబడిలో అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని అత్యంత ప్రయోజకరంగా ఉన్న నానో యూరియాని రైతులు వాడే విధంగా చూడాలన్నారు. నానో యూరియా అనేది నానోటెక్నాలజీ సహాయంతో తయారు చేయబడిన ద్రవ రూపంలో ఉండే ఎరువు... దీనిని వాడకం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు నానో యూరియా మొక్కలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుందని , పంట దిగుబడిని పెంచడంలో సహాయపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, డివిజన్ వ్యవసాయ అధికారులు చంద్రశేఖర్, పూర్ణచంద్రారెడ్డి, కార్యాలయ వ్యవసాయ అధికారి శివ, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.